తాతా మధు పుట్టినరోజు వేడుకలు

బీఆర్ఎస్ ఖమ్మంజిల్లా కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న పార్టీ శ్రేణులు

ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పుట్టినరోజు వేడుకలను ఆయన అభిమానులు, బీఆర్ఎన్ నాయకులు, కార్యకర్తలు శనివారం జిల్లావ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. పార్టీ శ్రేణులకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ అండగా నిలిచే తాతా మధు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఖమ్మం నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయం(తెలంగాణ భవన్)లో కేక్ కట్ చేసి సంబురాలు చేసుకున్నారు. అమెరికాలో ఉన్న తాతా మధు వీడియోకాల్ చేసి తనపై అభిమానం చూసిన ప్రతిఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. - ఖమ్మం, మే 31

విద్యార్థుల అ'పూర్వ' సమ్మేళనం

సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

ఖమ్మం, మే 31 : పూర్వ విద్యార్థులు 23 ఏండ్ల తర్వాత శనివారం కలుసుకొని రోజంతా సరదాగా గడిపారు. స్థానిక బాపూజీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 2003-04 టెన్త్ క్లాస్ బ్యాచ్ పూర్వ విద్యార్థులు మారెమ్మగుడి సమీపంలోని ఓ ఫంక్షన్‌హాల్లో కలుసుకున్నారు. గురువులు ఆంజనేయులు, దేవేందర్, హైకోర్టు న్యాయవాది భానుచందర్‌లను సన్మానించుకున్నారు. తమ మధుర జ్ఞాపకాలను ఒకరితోనొకరు పంచుకున్నారు. పూర్వ విద్యార్థులు జాఫర్, దినేష్, రవి, జగదీష్, ఫైజ్ బాబా, సందీప్, శ్రీపాల్, హుస్సేన్, గౌస్ పాషా, దుర్గ, శివజ్యోతి, నాగమణి, అజ్జల్, ఉదయ్, వంశీ, ఉమేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హత ఉన్న అందని ఇందిరమ్మ ఇల్లు

నాగమణి ఇంట్లోకి చేరిన వర్షపునీరు

వేంసూరు, మే 31: ఎన్నో ఏళ్లుగా సొంత ఇంటి నిర్మాణం కోసం ఎదురు చూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరాశ మిగిలింది. అన్ని అర్హతలు ఉన్న తనకు ఇల్లు మంజూరు కాలేదని నిరుపేదలు వాపోతున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి మండలంలోని చౌడవరం దళిత కాలనీకి చెందిన కోట నాగమణి పూరింట్లోకి వర్షపునీరు ఇంటిలోకి చేరడంతో అవస్థలు పడ్డామని మహిళ వాపోయింది. అన్ని అర్హతలు ఉన్న తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేసింది. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇంటి నిర్మాణం కోసం మంజూరు పత్రాలు ఇచ్చారని, ప్రభుత్వ మారడంతో తమ సొంతింటి కల కలగానే మిగిలిపోయిందని ఆవేదన వ్యక్తం చేసింది. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో ఇల్లు వస్తుందని ఎదురు చూసినా నిరాశ మిగిలిందని, అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని వేడుకుంటుంది.

డీఎస్‌వోకు రేషన్‌డీలర్ల వినతి

రఘునాథపాలెం, మే 31 : రేషన్ మూడునెలల బియ్యం పంపిణీలో భాగంగా ఈ-పాస్ మిషన్‌లో తీసుకొచ్చిన కొత్త వెర్షన్‌ను తొలగించాలని కోరుతూ ఖమ్మం జిల్లా రేషన్‌డీలర్లు శనివారం జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి చందన్‌కుమార్‌ను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. కొత్త వెర్షన్ అప్‌డేట్ చేయడం వల్ల ఒక కార్డుదారుడికి మూడునెలల బియ్యం పంపిణీ చేసేందుకు ఆరుసార్లు వేలిముద్ర తీసుకోవాల్సి వస్తున్న విషయాన్ని వారు వివరించారు. ఇలా ఒక కార్డుదారుడికి అర్ధగంట సమయం పడుతుందన్నారు. ఈ పాస్ మిషన్‌లో కొత్తగా అప్‌లోడ్ అయిన 3.2 వెర్షన్‌ను తొలగించాలన్నారు. అదేవిధంగా కాంటాకు బ్లూటూత్ ఆప్షన్ సైతం తొలగిస్తే రేషన్‌షాపుల వద్దకు బియ్యం కోసం వచ్చే కార్డుదారులు రద్దీని తగ్గించుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డీఎస్‌వో హామీ ఇచ్చారు. డీఎస్‌వోను కలిసిన వారిలో జిల్లా గౌరవాధ్యక్షుడు మోటమర్రి చంద్రశేఖర్‌రావు, నగర అధ్యక్షుడు వాకదాని శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి గోళ్ల మురళి, నాయకులు యక్కల సుధాకర్‌రావు, జీజే శేఖర్‌బాబు ఉన్నారు.

'పొగాకును వదిలేద్దాం ఆరోగ్యంగా ఉందాం'

ముదిగొండ, మే 31: పొగాకును వదిలేద్దాం ఆరోగ్యంగా ఉందామని మండల వైద్యాధికారి అరుణాదేవి అన్నారు. ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ముదిగొండలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ పొగాకు ఆరోగ్యాన్నే కాదు జీవితాన్ని కూడా కాల్చేస్తుందన్నారు. అనంతరం పొగాకుకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సీహెచ్‌వో మధుసూదన్‌రావు, సిబ్బంది లత, పద్మావతి, రామారావు, సత్యవతి, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలా వందరోజుల కార్యాచరణ

ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి

మాట్లాడుతున్న కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి, హాజరైన మున్సిపల్ ఉద్యోగులు, కార్మికులు

ఖమ్మం రూరల్, మే 31: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగూణంగా రాబోయే వందరోజుల్లో 50 అంశాలపై చేపట్టిన కార్యచరణను ఉద్యమంలా చేపట్టాలని ఏదులాపురం మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో వందరోజుల్లో చేపట్టబోయే పనులపై అవగాహన సదస్సు నిర్వహించారు. జరిగింది. సదస్సులో కమిషనర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కార్యాచరణపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ సోమవారం నుంచి 'మున్సిపాలిటీ పదిలో ఒక మార్పు అభివృద్ధికి మలుపు' అనే నినాదంతో వందరోజుల పాటు పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యంగా పారిశుధ్యంపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. అదేవిధంగా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో సీజనల్ వ్యాధుల ప్రబలకుండా ముందస్తూ చర్యలు చేపట్టాల్సి ఉందన్నారు. మున్సిపాలిటీ పరిధిలో అనధికార నిర్మాణాలను గుర్తించి వార్డు అధికారులు పై అధికారులకు సమాచారం అందివ్వాలన్నారు. రెండు రోజుల్లో మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి వ్యాపార సముదాయానికి ట్రేడ్ లైసెన్స్‌లు అందజేయడం జరుగుతుందన్నారు. వందరోజుల పాటు జరిగే కార్యక్రమాలలో మున్సిపాలిటీ ఉద్యోగులు, కార్మికులతో పాటు, స్వయం సహాయక సంఘాల సభ్యులు, స్వచ్ఛంద సంస్థల బాధ్యులను భాగస్వామ్యులను చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ అధికారి శ్రీధర్‌రెడ్డి, ఆయా విభాగాల ఉద్యోగులు, కార్మికులు, మెప్మా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మదన్‌లాల్‌కు నివాళి

మదన్‌లాల్ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న మంత్రి పొంగులేటి

రఘునాథపాలెం, మే 31: వైరా మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ ఇటీవల గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. శనివారం రాష్ట్ర రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈర్లపూడిలోని మదన్‌లాల్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మదన్‌లాల్ ఫ్లెక్సీకి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మందుల కంటే ధ్యానం శక్తివంతమైనది

పెనుబల్లి, మే 31: మండలంలో పెనుబల్లి ఆయూష్ విభాగం 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబురాల్లో భాగంగా 5వ రోజు కమ్యూనిటీ హెల్త్‌సెంటర్‌లో ఉన్న పేషంట్లకు, నర్సులకు, ఆశ వర్కర్లకు ప్రాణామయ విశిష్టత, ధాన్యం గొప్పతనాన్ని యోగా ఇన్‌స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష వివరించారు. ప్రాణామాయం నిత్య సాధన చేయడం వల్ల ప్రతి మనిషిలో రోగ నిరోధక శక్తిని పెంచుకోవచ్చన్నారు. సర్వరోగాలను కంట్రోల్ చేసుకోవచ్చని, నిత్య ధ్యాన సాధన చేయడం వల్ల ప్రతి మనిషి తనలో ఉన్న ఒత్తిడిని జయించవచ్చన్నారు. కార్యక్రమంలో ఆయూష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్‌నాయక్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్, ఆస్పత్రి సిబ్బంది, ఫార్మసిస్ట్ అఖిలా, అయూర్వేద ఫార్మసిస్ట్ నారాయణమ్మ, చాంద్‌బాషా పాల్గొన్నారు.

డ్రైవర్లకు జరిమానా

ఖమ్మం, మే 31: వాహనాలు నడిపిన 34 మంది మైనర్లకు ఒక్కొక్కరికి వేయి రూపాయలు, 75మంది డ్రంకన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన వారికి వేయి నుంచి రెండు వేల రూపాయల వరకు జరిమానా విధిస్తూ న్యాయస్థానం తీర్పు వెల్లడించిందని ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు తెలిపారు. ఇటీవల ఖమ్మం నగరంలో వాహనాల తనిఖీలు నిర్వహించగా.. పట్టుబడిన మైనర్లపై కేసులు నమోదు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపర్చగా 4వ అడిషనల్ జ్యుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేట్ బి.నాగమణి వారికి జరిమానా విధించారని తెలిపారు. అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి కూడా జరిమానా విధించినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ట్రాఫిక్ ఏసీపీ హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

తిరుమలాయపాలెం, మే 31: మండలంలోని కాకరవాయి సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతిచెందాడు. స్థానికులు, పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని సుద్దవాగుతండాకు చెందిన బానోత్ శ్రీను (42) ద్విచక్రవాహనంపై సోలీపురం నుంచి స్వగ్రామానికి వెళ్తున్నాడు. ఈ క్రమంలో ద్విచక్రవాహనం కింద పడిపోవడంతో తీవ్రంగా గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య బుజ్జి, ఒక కుమారుడున్నాడు. ప్రమాద విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఒకే నెలలో మూడు నెలల రేషన్‌బియ్యం పంపిణీ

మాట్లాడుతున్న డీఎస్‌వో చందన్‌కుమార్

బోనకల్లు, మే 31: ఒకే నెలలో మూడు నెలల రేషన్‌బియ్యాన్ని ఆదివారం నుంచి పంపిణీ చేయనున్నట్లు డీఎస్‌వో చందన్‌కుమార్ తెలిపారు. శనివారం మండలంలోని రేషన్‌షాపుల్లో లబ్ధిదారుల కోసం సరఫరా చేసేందుకు నిల్వ ఉంచిన బియ్యాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. రేషన్‌షాపు డీలర్లు ప్రభుత్వ నిబంధనల ప్రకారం మూడు నెలల రేషన్‌బియ్యాన్ని పంపిణీ చేయాలన్నారు. రేషన్ పంపిణీ సజావుగా కొనసాగడానికి బియ్యం పంపిణీలో తనవంతు కృషి చేయాలన్నారు. రేషన్‌బియ్యం పంపిణీలో అవకతవకలకు పాల్పడితే తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. కార్యక్రమంలో తహసీల్దార్ రమాదేవి, ఆర్ఐ నవీన్‌కుమార్, సివిల్ సప్లయ్ తహసీల్దార్ వెంకటేశ్వర్లు, డీలర్లు సుంకర రామారావు, బంధం అచ్చయ్య, తోట లింగయ్య, అశోక్‌కుమార్, వరలక్ష్మి, సత్తార్, పురుషోత్తంరావు, నర్మదా పాల్గొన్నారు.

యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

సీనియర్ సివిల్ జడ్జి ఎన్.ప్రశాంతి

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి ప్రశాంతి

మధిర, మే 31: యువతలో చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, అదేవిధంగా చెడు వ్యసనాలను దూరం చేసేందుకు తల్లిదండ్రులు బాధ్యతతో వ్యవహరించాలని మధిర కోర్టు సీనియర్ సివిల్ జడ్జి, న్యాయ సేవా అధికార సంస్థ చైర్‌పర్సన్ ఎన్.ప్రశాంతి అన్నారు. శనివారం ప్రపంచ పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా మధిర పురపాలక సంఘంలో మున్సిపల్ కమిషనర్ సంపత్‌కుమార్ అధ్యక్షతన జరిగిన న్యాయ చైతన్య సదస్సులో ఆమె మాట్లాడారు. యువత పొగాకు నమలడం, పొగ సేవించడం చేయకూడదన్నారు. తల్లిదండ్రులు అత్యంత జాగ్రత్తతో వహరించి యువతలో జరుగుతున్నటువంటి చెడు వ్యసనాలను ముందుకు గుర్తించాలన్నారు. యువత సామాజిక రుగ్మతలకు దూరంగా ఉండాలని, నేరాలలో ఇరుక్కుని తమ భవిష్యత్‌ను నాశనం చేసుకోవద్దన్నారు. న్యాయమూర్తి సదస్సుకు వచ్చిన ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రజలందరితో కలిసి ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు కే.అనిల్‌కుమార్, సీనియర్ న్యాయవాదులు సుంకు మోహన్‌దాస్, వాసిరెడ్డి వెంకటేశ్వరరావు, వాసంశెట్టి కోటేశ్వరరావు, కే.విజయ్‌కుమార్, మునిసపల్ సిబ్బంది, పారా లీగల వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే..

ఖమ్మం ఏఎంసీ చైర్మన్ హనుమంతరావు

ఖమ్మం, మే 31: సమాజంలో ప్రాచీన కళలకు ఎప్పుడూ ఆదరణే ఉంటుందని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఉన్న హాల్‌లో ఖమ్మం నటరాజ నృత్యానికేతన్ వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా వేసవి శిక్షణ శిబిరం ముగింపు కార్యక్రమం జరిగింది. ఆలయం చైర్మన్ మేళ్ళచెరువు వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో హనుమంతరావు మాట్లాడుతూ నాట్యం అనేది శరీర కదలికలను వ్యక్తపరిచే ఒక కళారూపమని అన్నారు. కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ రావూరి కరుణసైదాబాబు, నటరాజ నృత్యానికేతన్ వ్యవస్థాపకుడు ఎస్.మాధవరావు, జర్నలిస్ట్ మాధవరావు, ప్రముఖ వైద్యురాలు శోభాదేవి, డాక్టర్ కనకవల్లి, రెంటాల ప్రసాద్ పాల్గొన్నారు. చిన్నారులు ప్రదర్శించిన భరతనాట్యం, కటక్, కూచిపూడి నృత్య ప్రదర్శనలు ఎంతో ఆకట్టుకున్నాయి.

తిరుమలాయపాలెం పీఏసీఎస్ కార్యదర్శిగా ఏలూరి

తిరుమలాయపాలెం, మే 31: తిరుమలాయపాలెం పీఏసీఎస్ నూతన కార్యదర్శిగా ఏలురి ఆనందరావు శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యదర్శిగా పని చేస్తున్న మందపాటి శ్రీనివాసరెడ్డి వేంసూరు మండలం మర్లపాడు పీఏసీఎస్‌కు బదిలీ కావడంతో ఏలూరి ఆనందరావును కార్యదర్శిగా నియమించారు. బదిలీపై వెళ్తున్న కార్యదర్శి శ్రీనివాసరెడ్డిని సన్మానించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చావా వేణు, వైస్ చైర్మన్ చామకూరి రాజు, మండల వ్యవసాయాధికారి సీతరామరెడ్డి, సొసైటీ డైరెక్టర్లు, బ్యాంకు మేనేజర్ సౌజన్య పాల్గొన్నారు.

చేపల ఉత్పత్తులకు మంచి డిమాండ్

కూసుమంచి, మే 31: చేపలు, రొయ్యల ఉత్పత్తులతో తయారుచేసి వాటిని మార్కెట్‌లో అమ్మినట్లయితే మంచి డిమాండ్ వస్తుందని ఫిషరీస్ కాలేజి ప్రొఫెసర్ నీరజ అన్నారు. శనివారం పాలేరులోని మత్స్య పరిశోధనా కేంద్రంలో ఖమ్మం, వికారాబాద్, హైదరాబాద్, జగిత్యాల, నిజామాబాద్ జిల్లాలకు చెందిన 30 మంది మత్స్య మహిళలకు చేపలు, రొయ్యల ఉత్పత్తుల తయారీపై శిక్షణ ఇచ్చారు. మహిళలు శిక్షణలో తయారు చేసిన వాటిని మార్కెట్‌లో అమ్ముకోవాలన్నారు. సైంటిస్టులు శ్యాం ప్రసాద్, బీ రవీందర్, సిగ నాగరాజు, భార్గవి, అరుణ్ పాల్గొన్నారు.

పోల్ రెంటల్ చార్జీలు చెల్లించాలి

ఖమ్మం రూరల్, మే 31: కేబుల్ టీవీల ఆపరేటర్లు, ఇంటర్నెట్ నిర్వాహకులు కరెంట్ పోల్ రెంటల్ చార్జీలు విధిగా చెల్లించాలని విద్యుత్‌శాఖ ఖమ్మం డివిజనల్ ఇంజినీర్ సీహెచ్. నాగేశ్వరరావు అన్నారు. శనివారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని జీవీఆర్ ఫంక్షన్ హాల్‌లో కేబుల్ టీవీల ఆపరేటర్లు, ఇంటర్నెట్ ప్రతినిధిలు, విద్యుత్‌శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొన్ని సంవత్సరాలుగా కేబుల్ టీవీ, ఇంటర్నెట్ నిర్వాహకులు కరెంట్ పోల్స్‌ను వాడుకొని చార్జీలను చెల్లించడం లేదన్నారు. కార్యక్రమంలో విద్యుత్‌శాఖ ఏదులాపురం ఏడీ రామకృష్ణ., ఏఈ ప్రభాకర్‌రావు, ఏఈలు, కేబుల్ టీవీ, ఇంటర్నెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

పదవీ విరమణ ఉద్యోగికి సన్మానం

సత్తుపల్లిటౌన్, మే 31: మండలంలోని కిష్టారం ఓసీ సైట్ ఆఫీస్‌లో ఫిట్టర్‌గా పనిచేస్తు పదవీవిరమణ పొందిన బూరుగు ప్రకాశంకు కిష్టారం ఓసీ పీవో ఎంవీ.నర్సింహారావు ఆధ్వర్యంలో శనివారం సన్మానించారు. కార్యక్రమంలో పీఈ రమణరావు, మేనేజర్ రామకృష్ణ, రక్షణ అధికారి గోపికిశోర్, ఏఐటీయూసీ నాయకులు కిషోర్, ఐఎన్‌టీయూసీ నాయకులు అఫరోజ్, బూరుగు ప్రకాశం, వెల్ఫేర్ ఆఫీసర్లు విజయసందీప్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కేటీఆర్‌ను కలిసిన సత్యనారాయణరెడ్డి

కేటీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న శీలం సత్యనారాయణరెడ్డి దంపతులు

ఎర్రుపాలెం, మే 31: లండన్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా ఉద్యోగం చేస్తున్న మండలంలోని లక్ష్మీపురం మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకులు శీలం శేషిరెడ్డి, రాధమ్మ దంపతుల కుమారుడు శీలం సత్యనారాయణరెడ్డి, రూప దంపతులు లండన్‌లో జరిగే ఐడియాస్ ఫర్ 2025 సమావేశానికి విచ్చేసిన మాజీమంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను రాయల్ లాంకస్టర్ హోటల్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కరాటే విజేతలకు సర్టిఫికెట్లు అందజేత

కరాటే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న సీఐ కిరణ్‌కుమార్

సత్తుపల్లి, మే 31: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో నెల రోజులుగా ఉచిత కరాటే శిక్షణ నిర్వహించారు. శనివారం శిక్షణ ముగింపు సందర్భంగా విజేతలకు బెల్ట్‌లు, ప్రశంసాపత్రాలు, బహుమతులను సీఐ కిరణ్‌కుమార్ అందజేశారు. సీఐ, విశ్వశాంతి ప్రిన్సిపాల్ పసుపులేటి నాగేశ్వరరావు మాట్లాడుతూ లైన్‌బుడోకాన్ కరాటే హెల్త్‌క్లబ్ ఆధ్వర్యంలో కరాటే నేషనల్ రిఫరీ పిచ్చయ్య ఆధ్వర్యంలో గత 20 సంవత్సరాలుగా కరాటేలో ఉచిత వేసవి శిక్షణ తరగతులు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన

తిరుమలాయపాలెం, మే 31: మండలంలోని కాకరవాయి, హస్నాబాద్, రాజారం, పైనంపల్లిలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. ఎంపీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేసుకోవాలన్నారు. సమావేశంలో గృహనిర్మాణ శాఖ ఇంజినీర్ మిథున్, గ్రామపంచాయతీల కార్యదర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

కూసుమంచి, మే 31: గ్రామాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై నాగరాజు హెచ్చరించారు. మండలంలోని విత్తనాలు, పురుగుమందుల దుకాణదారులతో శనివారం కూసుమంచి రైతు వేదికలో జరిగిన సమావేశంలో ఎస్సై మాట్లాడారు. వ్యవసాయశాఖ అధికారి వాణి మాట్లాడుతూ రైతులు లేబుల్స్ లేని విత్తనాలు, నకిలీ ప్యాకెట్‌లు కొనవద్దన్నారు. ప్రభుత్వం సర్టిఫైడ్ చేసిన విత్తనాలనే కొనాలని సూచించారు. కార్యక్రమలో ఏఈవో ప్రియాంక, సౌమ్య, డీలర్లు పాల్గొన్నారు.

పేదలకు విశిష్ట సేవలు అందించాలి

వైరాటౌన్, మే 31: పేదలకు విశిష్ట సేవలు అందించాలని ఫస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. స్థానిక దత్తసాయి కల్యాణ మండపంలో శనివారం డాక్టర్ కాపా చంద్రకళ పుట్టినరోజు సందర్భంగా ఖమ్మం గురుదక్షిణ ఫౌండేషన్‌కు చెందిన దాన శ్రావణి, చెరుకుమల్లి కల్పనకు కుట్టుమిషన్లు, వైరాకు చెందిన శ్రీకాకుళం శ్రీనివాస్‌కు రూ.5వేలను లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో డాక్టర్ కాపా మురళీకృష్ణ అందజేశారు.

జీలుగు, జనుము, వరి విత్తనాలు పంపిణీ

మధిర(చింతకాని) మే 31: చింతకాని సొసైటీ కార్యాలయంలో రైతులకు జీలుగు, జనుము, వరి విత్తనాలను శనివారం పంపిణీ చేశారు. తహసీల్దార్ కూరపాటి అనంతరాజు మాట్లాడుతూ ప్రభు త్వ అనుమతి ఉన్న దుకాణాల నుంచి మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, నకిలీ విత్తనాలు కొనుగోలు చేసి నష్టపోవద్దన్నారు. సం ఘం అధ్యక్షుడు కొండపల్లి శేఖర్‌రెడ్డి, ఏవో మానస, ఉపాధ్యక్షులు ఎం.రవి, డైరెక్టర్స్ కే.మనోహర్‌బాబు, టీ.కోటేశ్వరరావు, నాయకులు కొప్పుల గోవిందరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, రైతులు పాల్గొన్నారు.

ఇంధిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

కూసుమంచి, మే 31: మండలంలోని పెరికసింగారంలో ఇందిరమ్మ ఇండ్లకు మాజీ ఎంపీపీ జూకూరి గోపాల్‌రావు శనివారం శంకుస్థాపన చేశారు. మొదటి విడతలో ఇల్లు రాని వారికి రెండో విడతలో వస్తాయని తెలిపారు. బేస్‌మెట్ లెవల్ రాగానే రూ. లక్ష ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రఘునాథపాలెం, మే 31 : చెట్ల నరికివేత కారణంగా రఘునాథపాలెం సబ్‌స్టేషన్ 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్ పరిధిలో ఆదివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ జిల్లా శంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు పువ్వాడ ఉదయ్‌నగర్, కోయచలక క్రాస్‌రోడ్, గ్రీన్‌కాలనీ, కేసీఆర్ కాలనీ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

వసతిగృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు

రఘునాథపాలెం, మే 31: మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వసతి గృహంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా వెల్ఫేర్ అధికారి గోపాల్‌రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న మహిళా ఉద్యోగులు అర్హులన్నారు. వయస్సు 18 నుంచి 40ఏళ్లు ఉండాలన్నారు. పుట్టిన రోజు, ఉద్యోగ ధ్రువీకరణ, ఉద్యోగ శిక్షణకు సంబంధించిన పత్రాలతో బుర్హాన్‌పురంలోని మహిళా ఉద్యోగుల వసతిగృహంలో సంప్రదించాలని కోరారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

WANTED

★Staff for reputed Homeopathy Clinic, Khammam. Homeopathy Doctors (BHMS/MD) -2, Receptionist (any Degree)-2, Manager-1, Cont: 9502755595
KMM-

★AN Infra DVLP సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, టీమ్స్ కావలెను. యాదాద్రి సమీపంలో వెంచర్లకు @ రాక్‌టౌన్ కాలనీ, అలకాపురి, L.B.Nagar, హైదరాబాద్. సంప్ర: 9989747788.
NT-325337-All

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

FINANCE

★Project Finance... MSME, CGTSME, Seed Funding, Private Equity, Venture Capital, Laisoning Services @ KPHB. 7032631468.
NT-350515-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

బీటీ-3 పత్తి విత్తన ప్యాకెట్లు పట్టివేత

మధిర, మే 31: బీటీ-3 పత్తి విత్తనాల ప్యాకెట్లను అమ్ముతున్న వ్యక్తి వద్ద నుంచి మూడు ప్యా